# పాము

కోడి కూసింది. ఊరు లేచింది. చెట్ల మీద పక్షులు అరుస్తు వున్నాయి. దొడ్లల్లో పశువులు కదులుతూవున్నాయి.

నారాయణ మాత్రం యింకా నిద్రలేవలేదు.

"అయ్యో నారిగాడు సచ్చిండట"

"మంచం మీద పండినోడు పండినట్టే జీవిడిసిండట"

"కొట్టిన గుర్తులు లేవు కోసిన గుర్తులు లేవు"

"అవును నిద్రపోతున్నట్టే వున్నడు"

"ఎట్ల సచ్చిండట?"

"పాము కరిసి అంట్నుంద్రు"

"పాపం నారిగాడె సచ్చిండు"

అర్థంకాక చూస్తూ నిలుచున్నారు.

ఏదో జరగనున్నదని గ్రహించిన సీతయ్య గరిసెలోకి దిగి సెవులను వాకిలి వైపు వుంచాడు. 'ఈదులూ, ఓ రకం చెట్లు, చెట్లనే కొట్టేయిస్తున్నాం అనుకున్నాం కాని చెట్టు, చెట్టెనుక మనుషులున్నరన్న విషయం అప్పుడు ఆలోచించలేదు' అని తల పట్టుకున్నాడు సీతయ్య - అని అక్కడి పరిస్థితి పూసగుచ్చినట్టు చెప్పాడు.

"ఈళ్లంతా ఎక్కడోళ్లు ....ఎందుకొచ్చిన్రు" ... గొంతు చిన్నగా చేసి అడిగాడు మట్టారెడ్డి.

"యినొస్తలేదా పటేలా, ఈతచెట్లు కొట్టినందుకే!

కల్లుగీత పని పోయిందని గౌండ్లోండ్లు, ఈతాకు లేకుంటైందని పిచ్చ కుంట్లోల్లు, తడకలు - తట్టలల్లుకునే ఎరకలోల్లను అందర్నీ సాయన్న లేపుకొచ్చిండంట!"

"అమ్మో! ఒక్క చెట్టు ఎనక మూడు కులాలున్నాయన్న మాట" భయం భయంగా అని -

"అచ్చా .... ఆ మొరిగే కుక్కలు"

"ఆల్లయే"

"అట్టనా ... మన టైగర్ని వొదులు" మీసాల్ని దువ్వుతూ అన్నాడు. 'సరే' అన్నట్లు తల వూపి కుక్క మెడకున్న గొలుసును తీసాడు ఆయన మనిషి.

టైగర్ ఒక్క ఉదుటున పరుగెత్తి గడి దర్వాజ దగ్గర నిలుచొని బయటి వాసనను పసిగడుతూ ముందలి కాళ్ళతో

తలుపును గీరసాగింది.

"ఊఁ కానియ్, అన్నిటిని కొరికెయ్, వాళ్లందర్నీ తరిమెయ్" అంటూ సైగ చేశాడు మట్టారెడ్డి.

ఆయనతో వున్న మనిషి వెళ్ళి గడి తలుపులు కాస్త తెరిచాడు. టైగర్ వెళ్లి వాకిట్లో వున్న కుక్కల మీద పడ్డది.

అనుకోని సంఘటనకు అందరూ బొమ్మల్లా నిలుచుండిపోయారు. ఆ తరువాత కొందరు తమ చేతుల్లోని కొడవళ్ళను విసిరారు.

తెల్లైన కుక్క తప్పించుకుంది.

ఆ తరువాత ఓ బక్క కుక్కను కసిగా చీల్చి పడేసింది.

మట్టారెడ్డి మరో మీసం దువ్వాడు.

యింకో కుక్కను మెడ పట్టి నేలకు గొట్టింది టైగర్.

బక్క కుక్క కుయిక్కుమంటూ ప్రాణం వొదిలింది.

తలుపు సందులోనుండి చూస్తున్న మట్టారెడ్డి పడిపడి నవ్వసాగాడు.

అది చూస్తున్న మనుషుల కళ్ళు ఎరుపెక్కినయ్.

ఒక్కసారే నోట్లో వేళ్ళుంచి ఈలలు వేసారు.

మిగిలిన కుక్కలు తోకలను పైకి లేపి, ముందలి కాళ్ళతో వాకిలిని పెగలగీశాయి.

మరొకసారి ఈలలు వేశారు.

అంతే -

బక్క కుక్కలన్ని టైగర్ మీద పడ్డాయి.

బయటికి నడిచింది. వెళ్ళినంత వేగంగా తిరిగి వస్తూ ...

"వస్తుండు దొరసాని"

ఆమె వెనకాల పంతులు.

ఏబది ఏండ్ల నుదుట విభూతి, మెడలో రుద్రాక్షమాల నిండైన భుజాల చుట్టు హరే రామ హరే కృష్ణ అని ప్రింటు చేసిన పసుపురంగు కండువ. ముఖంలో ముసి ముసి నవ్వులు. పంతులు రాకను గమనించి దొరసాని లేచి నిలుచోని నమస్కరించింది.

పంతులు కుడి చేతిని ఎత్తి, ఆమెను ఆశీర్వదిస్తున్నట్టు కదిలించి, తాను ఎదుటి కుర్చీలో కూర్చున్నాడు.

"రామి, చిన్న దొరసాన్ని తోలుకరా" అంది లోపలివైపు చూస్తు.

"దొరవారు లేనట్టుంది" భుజం మీది కండువను సరిచేసుకుంటు అడిగాడు.

"పట్నం దాక పోయిండు. కొంగును భుజం చుట్టు సరిచేసుకుంటు అంది. ఈ లోపల పనిమనిషి చిన్న దొరసానిని తోలుకొని వచ్చినంది.

"రా,రా, అలా కూర్చో" అంటు ముసి ముసిగ నవ్వాడు.

తన పెళ్ళి జరిపించిన పెద్దమనిషి అని గుర్తించి చేతులు జోడించి నమస్కరించింది. ఆ తరువాత అత్తగారి వైపు చూపులనుంచింది.

"పరవాలేదు కూర్చో" అంది.

తలవంచుకొని కూర్చున్న చిన దొరసానిని చూస్తూ.....

"ముహూర్తం అవసరమే" అంటు పెద్ద దొరసాని ముఖంలోకి చూపులను మళ్ళించాడు. చిన దొరసాని సిగ్గుతో తల వంచుకుంది.

పెద్ద దొరసాని పెదాలు కదలి నవ్వుల అలలు ఆమె విశాలమైన కళ్ళలో మెరిసినయి.

"సూడండి, బాబు రావడానికి లేదు లేదన్నా నెలపడతది. ఆ తరువాత ఎన్నడు మంచి రోజో చూసి సెప్పండి". అంటు పంతులు ముఖంలోకి చూసింది.

ఏదో శ్లోకాన్ని చదివి వ్రేళ్ళమీద మరేదో లెక్కిస్తూ -

"పేరు"

"ఎవరిది కోడలిదా, నాదా" అనుమానంగ అడిగింది.

"కోడలమ్మదే, అవునూ మీపేరుకూడమరిచిపోయాను. పిలుస్తుంటేనే పేర్లు గుర్తుండటం కష్టం. అందరు దొరసాని అని అంటువుంటే ఇక అసలు పేరు ఎక్కడ గుర్తుంటుందీ" అంటు కాస్త విసుక్కున్నాడు. అది గమనించిన దొరసాని "చాదస్తపూ" అని మధ్యన్నే ఆపి పెదవులు కదిలించింది.

పంతులు ముఖం విప్పారింది.

"బాబు పేరు తెలుసు" అంటు ఓసారి కళ్ళు మూసి తెరిచి.....

"కోడలమ్మ పేరు మొదట ఏదో వుంటె ఒరుగుల్లు కలవవని పెళ్ళపుడు మార్చాము అనుకుంట." చూపుడు వేలును

"మరి పెద్దొర" కళ్ళలో బెదురు.

"నామాట కాదంటాడ్రా" అంటు చిన్నగ నవ్వింది.

ఏం చెప్పాలో తెలియక దొరసాని ముఖంలోకి అమాయకంగ చూస్తు నిలుచున్నాడు.

"చెప్పింది చెయ్యర దున్నపోతు" అంటు పళ్ళు మీద పళ్ళుంచి లోపలికి నడిచింది. నారాయణ బయటికి నడిచాడు. తలనిండా ఆలోచనలు, మనసు నిండా చెప్పుకోలేని భయం.

మరునాడు పొద్దు పొడుస్తున్న సమయం.

దొర యింటి వెనుక దిగుడు బావి వైపు నారాయణ నడక, సంకలో ఆముదపు లొట్టల కట్ట. వెనకాల దొరసాని, చేతిలో పొడి బట్టలు.

మొదటి రోజు భయం !

రెండవ రోజు సిగ్గు !!

మూడవ రోజు ముచ్చట !!!

రోజు పొద్దున్నే బావిలోని నీళ్ళు వెచ్చగ వెచ్చగ వుండి ఈత మీద యిష్టాన్ని కలిగించాయి.

నారాయణ కోసం, తన తల్లిగారు పంపిన సారెలో నుండి గరిజెలను దాసుకొచ్చి యిస్తూ... నిన్న లొట్టలు తెగినప్పుడు బొడ్డుకింద చెయి వుంచి బతకమ్మను ఎత్తి పట్టినట్టు ఎత్తి పట్టింది గుర్తుకొచ్చి....తనను తాను మరిచి -

"లొట్టలు లేకుంటెనే ఈత తొందరగ వచ్చేటట్టుంది" అని అన్నప్పుడు నారాయణకు చిన్నపుడు అరచేతిలో తిరిగిన

బొంగరం గుర్తొచ్చింది. తనను తాను మరిచి -

ఆ తరువాత ఆమె లొట్టలను కట్టుకోనే లేదు. చేతుల మీదే ఈత నేర్చుకుంది.

ఈదడం వల్లనేమో వళ్ళు చేసి శరీరంలో నునుపుతనం, కళ్ళలో కాంతి, ముఖంలో కళ కొట్టొచ్చినట్టు కనబడుతువుంది.

నారాయణ మాత్రం నాలిముచ్చులా మారిపోయాడు !

గండం గడించిందికాని నారిగాడు బతికే వున్నడు!

మరి పంతులు అట్లెందుకు చెప్పినట్టు " పెద్ద దొరసానిలో ప్రశ్నల పరం పర ! కొత్త దిగులు ! ఏ క్షణం ఏమౌద్దో అన్న భయం. చిన్న దొరసాన్ని ఈతకు వెళ్ళొద్దు అని ఆంక్షలు.

ఈతకు వెళ్ళొద్దు అన్నందుకు చిన్న దొరసాని చికాకులో చిక్కుకొని పరాకుగా వుంటు వుంది. అది గమనించిన పెద్ద దొరసాని, చిన్నదొర రాగానే ఇద్దరిని ఆమె తల్లిగారింటికి పంపి ఎంతో బరువును దింపుకున్నట్టు శ్వాస పీల్చుకుంది.

* * *

దీపాలు వెలిగిస్తున్న వేళ్ళ....

పడక కుర్చీలో దొర, పక్కన్నే తుంగ చాపలో దొరసాని కూర్చున్నారు. వాళ్ళ ముందు ఓ ముక్కాలు పీట నుంచి దాని మీద చిన్న గ్లాసులను పెట్టి సారా సీసాను పక్కమ్మటే వుంచి తాను అక్కడి నుండి తప్పుకున్నది మనిమనిషి. దొరసాని మౌనంగ కూర్చున్న ఆమె గుండెల్లో ఏదో గుబులుగా వున్నట్టే

"అందుకే పూర్వీకులు యిలాంటి పరిస్థితి వస్తే కొన్ని పద్ధతులు పెట్టారు. వాటిని అందరు పాటించవలసిందే".

సాంప్రదాయాల ప్రతినిధిగా శాసించినట్టు చెప్పి లేచాడు.

పెద్ద దొరసాని సరే అన్నట్టు తలవంచుకుని... .

"ఒకే ఒక్క కొడుకు వానికి ప్రాణగండం!" అనుకుంటు తన అరచేతిలోని గీతలను చూస్తూ కూర్చుండిపోయింది.

* * *

"నారిగా" వసారాలో నిలుచొని పిలిచింది.

"దొరసాని" చేతులు కట్టుకుని దొర భవంతి ముఖ ద్వారము దగ్గర నిలుచున్నాడు.

"చిన దొరసాని నిన్న తల్లిగారింటి నుండి వచ్చిందిరా"

"మరి చిన్న దొర ఎప్పుడొస్తడో"

"వస్తడు; తోటలు లూటి అయిపోయినంక" అంటు నారాయణవైపు చూసింది.

"ఈ లోపల నీవు చిన దొరసానికి ఈత నేర్పాలిరా " అంటు తన రెండు చేతులను వెనక్కు పెట్టుకుని నిలుచుంది.

"నేనా దొరసాని" కలవరపడుతూ అన్నాడు.

"ఆః నీవేరా" అంటు నారాయణ కలవరపాటును చూస్తూ లోలోపల నవ్వుకుంది.

"ఇల్లెల్లని దొరసాని బాయిల ఈత" అంటు నసిగాడు నేలను చూస్తు.

"ఏమైతదిరా" కొంచెం ముందుకొచ్చి ద్వార బంధాన్ని పట్టుకుంటు అడిగింది.

ఏంకాదు అన్నట్టు తలాడించి -

"చూసేటోల్లు" మాట పూర్తికాకముందే

"మన గురించి ఏదో అనుకునే ధైర్యం ఈ వూల్ల ఎవరికుందిరా" అంటు అతన్ని, అతని వెడల్పయిన ఛాతిని చూస్తు, తన కొప్పును ఓసారి బిగ్గరగా గుంజి వదిలింది.

"కాల్లు సేతులు" అంటు భయంగ చూశాడు.

"ఆడించడమే ఈతరా" కనుబొమ్మలు ఎత్తి పట్టి అంది.

"అట్టకాదు" అంటు ఆతురతతోచూశాడు.

"మరెట్టనో సెప్పు" అన్నట్టు కళ్ళతోనే అడిగింది.

"కాల్ సేతులు తగులుతయేమో అని" అంటు నసిగాడు.

"నేను సెప్పుతున్న నేర్పు" నడుం మీద చేతులు పెట్టుకుని శాసించినట్టు చెప్పింది.

అప్పుడామె కనురెప్పలు నిలబడి కనుగుడ్లు పెద్దగ కనిపించినయి. నారాయణ ముఖం చిన్నబోయినట్టు కాగ గోళ్ళు గిల్లుకుంటు మౌనంగ నిలుచున్నాడు.

"నీ వొల్లు బలిసిందిర సెపితే యినేటట్టు లేవు" అంటు నిష్ఠూరంగ తల ఆడించింది.

"సిన్న దొరొచ్చి కొడితే" ముఖంలో భయం

"నేనెక్కడికి పోతర" అంటు కళ్ళను ఓసారి మూసి తెరిచింది.

ముక్కుమీద ఆనిస్తూ అన్నాడు.

"అవును" అన్నట్టు తలవూపింది. అప్పుడు ఆమె మెడలోని ముత్యాలహారం కదిలి కొండల మధ్య సెలయేరును గుర్తుకు తెస్తువుంది.

"లోపలికి తీసుకెళ్ళి పుట్టుమచ్చలు చూసి చెప్పండి." అంటు మధ్య మధ్య ఏవో శ్లోకాలను వళ్ళిస్తూనే వున్నాడు.

దొరసాని పనిమనిషికి సైగ చేసింది. పనిమనిషి చిన్న దొరసానిని పక్క గదిలోనికి తీసుకెళ్ళింది.

నిలువెల్ల సిగ్గు ఆవరించగ గోరింటాకు పండిన చేతులను చూసుకుంటు నిలుచుంది చిన దొరసాని. చీరెను తొలగించు అన్నట్టు చూసింది పనిమనిషి.

"అది పైన పైన చూస్తుందేమో. మీరు వెళ్ళి వళ్ళంతా చూడండి" అనగానే వాళ్ళ వెనకాల వెళ్ళిన పెద్ద దొరసాని, ఆ తరువాత ఆందోళనగా వచ్చి కూర్చుంది. ముఖం మీద చిమ్ముకొచ్చిన స్వేదానికి నుదుట వున్న కుంకుమ బొట్టు కరిగి ముక్కు మీదికి జారింది. నోటికి అడ్డంగ కొంగును అదిమి పట్టుకున్నా కళ్ళల్లో నీరు నిండి కొలుకుల దగ్గర జారడానికి సిద్ధంగా వున్నాయి.

అసలు సంగతి గ్రహించి ఆమె స్థితిని గమనించిన పంతులు "ముందే చూడలేదా" పంతులు కుర్చీలో వొరిగి కూర్చుంటు అడిగాడు. అప్పుడతని రెండు చేతులు తలవెనక పెనవేసకున్నాయి.

"నలుగు పెట్టేటపుడు గమనించలేదా?"

లేదన్నట్టు తల వూపింది.

"చిన్న దొరకు ప్రాణగండం" అంటు నేలవైపు చూశాడు.

పూర్తిగ మొద్దుబారిన మనస్సుతో శూన్యంలోకి చూస్తుండి పోయింది. అప్పటి వరకు ఆమె కనుకొనల్లో నిలిచిన కన్నీరు బొట్లు బొట్లుగా రాలుతున్నాయి.

"అయినా.ఏం కాదు శాంతి చేయిస్తే చాలు" అంటు వేళ్ళ మీద ఏదో లెక్కిస్తు పై వాసాల వైపు చూశాడు.

సరే అన్నట్టు తల వూపింది.

పంతులు నింపాదిగ చూస్తు దొరసాని వైపు వంగి చెవిలో ఏదో చెప్పాడు. అది విన్న దొరసాని ముఖంలో ఏవేవో మార్పులు కదలాయి. వొప్పుకున్నట్టుగతలఆడించి మౌనంగ ఆలోచిస్తు కూర్చుంది.

"ఈ శర్మగారు వున్నంక మీకెందుకు పరేశాన్" జంద్యాన్నొకసారి కదిలిస్తు అన్నాడు.

ఒక్కసారే తన కోడలి పెళ్ళి చూపుల రోజు గుర్తుకొచ్చింది. పిల్ల పుత్తడి బొమ్మ. నడిస్తే పొద్దు తిరుగుడు పూవు, నవ్వితే మల్లె పందిరి!

"చూడండి అంతా వాడి లీల, మన చేతిలో ఏముంది? కొడలిని వదిలేస్తే చెడ్డపేరు. బాబును ఏ రకంగానైనా బతికించుకోవాలి" ఎంతో ఆసక్తిగ అన్నాడు.

అవును అన్నట్టు తలవూపింది దొరసాని.

బరువైన చూపులు, తన ఒక్కగానొక్క కొడుక్కి కీడు జరగొద్దని తన ఉద్దేశాన్ని పెద్ద దొర గుర్తించినట్టు లేదు. దొర గ్లాసుల్లో కాపుసార వొంపుతు-

"కంట్లో నలుసుపడితే ఒక్క కంటికే కాదు బాధ, ఒంటికంతా బాదే" అంటు ఓ గ్లాసును ఆమె కందించి, తానొకటి తీసుకుని, ఒక్కసారే నోట్లో వేసుకుని కాళీ గ్లాసును పీట మీద వుంచాడు. దొరసాని చేతిలో వున్న గ్లాసులోనికి చేస్తువుంది.

"చిన్న దొర కొడితే" అంటు కదిలింది అమాయకపు ముఖం.

ఓసారి కళ్ళుమూసి తెరిచింది.

"మరి పెద్దదొర" అదే ముఖం.

"నేను సెప్పినంక" అని గుర్తుకు రాగానే ఆమెలో ఏదో వణుకు మొదలైంది.

తాగు అన్నట్టు సైగ చేసి మీసాలను అద్దుకున్నాడు దొర.

అప్పుడు ఆమె ఓసారి దొరవైపు చూసి, మళ్ళి గ్లాసు వైపు చూస్తూ వుంది. వేయించిన ఎండు మాంసపు ముక్కలున్న పళ్ళాన్ని తెచ్చి పీట మీద పెట్టి వెళ్ళిపోయింది, పనిమనిషి.

దొర ఓ ముక్క నోట్లో వేసుకుని నములుతు.....

"ఊర్లో చావు జరిగితే తప్పక తాగాలి" అంటు కుర్చీలో వెనక్కు వొరిగాడు. అప్పుడు ఆయన ఎదమీద, బంగారు గొలుసు కప్పను మింగి పచ్చికలో పడుకున్న నాగుపాములా వుంది.

"తాగితే" మాట పూర్తి కాకముందే..

"మరపు వొస్తది" సారావల్ల వచ్చిన బేవరింతకు ముక్కుల్లో నుంచి ఘాటైన ఆవిరిలాంటిది వొచ్చి కళ్ళలో నీరు నిండి మెరిసినయి.

"తప్పు మాసిపోతుందా ?" అమాయకంగా అడిగింది.

"నేరుముయ్" కుర్చీలో నిటారుగ కూర్చుంటూ అన్నప్పుడు ఆయన కళ్ళు చింతనిప్పులయ్యాయి.

"మూస్త, ముయ్యకుంటె .... మూస్తరుగద" అంది దుఃఖాన్ని మింగుతూ..

"తప్పుడు పనులు చేస్తే తప్పక మూస్త, నీవు చేసిన పనికి నీ నోరే ముందు ముయ్యవలసింది".

"పంతులు ప్రాణగండం అంటేనే".

"అంటె నీ కొడుకు బతికి యింకోడు సావాలంటవ్" మాటల్లో కరకుతనం చూపుల్లో చులకన.

దొరసాని ఏం మాట్లాడలేదు.

"ఇప్పుడు జరిగింది అదే" అంటు అక్కడి నుండి లేచి వెళ్ళాడు.

"బయట అందరికి తాగొద్దు అని సెప్పుతు యింట్లో తాగేది ఏందో" అంటూ తన చేతిలోని గ్లాసును పక్కకు పారపోసింది.

మనుషుల మధ్య వున్న మూఢ నమ్మకాలను, అడ్డుపెట్టుకొని ఒక మనిషి మరొక మనిషిని మోసం ఎందుకు చేస్తున్నాడో ఆలోచిస్తూ కూర్చుండి పోయింది.

* * *

"నారిగాని పెండ్లి కాలేదు. కనుక ఒంటిపాడే అన్నాడు పంతులు.

"పంతులు గారి మాట దాటేదేలేదన్నారు అందరు.

"అంతేకాదు కాదంటే ఈ వూరు మీద వర్షాలు పడవు" అని కూడ అన్నాడు. నారయణకు కట్టిన ఒంటిపాడెను వల్లకాడుకు మోసుకపోతున్నారు అది చూసి పంతులు నాలిక కర్చుకుని..

"అన్నట్టు నారిగాన్ని పామే కరిచింది, వట్టి పాము కాదు తొడపాము"! అని తనలో తాను అనుకుంటు గుడి వైపు నడుస్తున్నాడు. "నారిగాని చావుకు కారకుడివి నీవే" అని అరిచినట్టు అనిపిస్తే ఆగి ఓసారి చుట్టుచూసి వణుకకుతున్న వల్లు బిగపట్టుకొని, పై పంచతో ముఖాన్ని అద్దుకున్నాడు.

"కాదు, కాదు పెద్ద దొరసానే" అని గట్టిగ అన్నాడు.

ఆ శబ్దానికి, చెట్టు మీద వున్న కాకి ఎగిరొచ్చి "కావు కావు" మంటు తలమీద తన్నిపోయింది !

అనుకోని సంఘటనకు అదిరిపడ్డ పంతులు... నడకలో వేగాన్ని పెంచాడు.

అక్టోబర్ 1995